


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 83 | 07-06-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



2

పశ్చిమాసియాలో మళ్లీ

## యుద్ధ మేఘాలు

- ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం
- హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు



అన్నామలై బాటలో

## సుమతి వెంకటేశ్

తమిళనాడు భారతీయ జనతా పార్టీలో సంక్షోభం మరింత ముదురుతోంది. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కే. అన్నామలై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్ పార్టీని వీడిన కొన్ని రోజుల్లోనే, మరో కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు.

2

ప్రభుత్వ భూములను పెద్దలకు

## దోచిపెడుతున్న రేవంత్

- భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు

2లో



వర్షాకాలం వస్తోంది

## జాగ్రత్త

- ముందస్తు చర్యలకు సిద్ధం కండి
- ధాన్యం కొనుగోళ్లు, సిఎం పర్యటనలపై జాగ్రత్తలు
- కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ ఆదేశాలు

2



తెలంగాణలో వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.





## రెండున్నరేళ్లుగా తట్టెడు మట్టి తీయలేదు

ఇప్పుడేమో హడావిడి చేస్తే ఎలా నమ్మాలి

సిఎం తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

రెండున్నరేళ్లయినా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో తట్టటెడు మట్టి తీయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి విమర్శించారు. ఇప్పుడు పూర్తి చేస్తామని అంటే ఎలా నమ్ముతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేస్తానని అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కదిలిందని అన్నారు. ఇప్పుడు అకస్మా?త్తుగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్‌కు ప్రేమ పుట్టిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లపాటు పాలమూరు –రంగారెడ్డిని పడావు పెట్టిందని మండిపడ్డారు.

2

కాంగ్రెస్ పాలనలో

## పాలమూరుకు ద్రోహం

2

- తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టే కుట్ర
- సాగునీటి సలహారుగా ఆంధ్రాప్రాంత వ్యక్తి
- మీడియా సమావేశంలో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్




కాంగ్రెస్ పాలనలో అన్ని జిల్లాల కంటే ఎక్కువ నష్టం మహబూబ్‌నగర్ కు జరిగిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆంధ్రా వ్యక్తిని సాగునీటి సలహాదారుగా పెట్టి తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏపీకి నీళ్లు తీసుకుపోయి పాలమూరును ఎండబెడతారంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిన్న మంత్రి, ముఖ్యమంత్రి మాటలకు ప్రజల నుంచి స్పందన లేదని తెలిపారు. ఇప్పటికైనా చిల్లర మాటలను సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని హితవుపలికారు. పాత చింతకాయ పచ్చడిలా రేవంత్ రెడ్డి ప్రసంగం ఉందని ఎద్దేవా చేశారు.



## నగరంలో చల్లబడ్డ వాతావరణం

వార్త 2లో

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

## చేయాల్సిందే




ఇదే తమ మొదటి డిమాండ్..

కొనసాగిస్తాం కూడా

ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్యత వహించాల్సిందే

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే డిమాండ్

జంతర్ మంతర్ వద్ద ధర్నా...ధర్నాలో పాల్గొన్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

### ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం

### హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు

టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు, దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మూతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్లపై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇరాన్–అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లెబనాన్‌లోని ఎక్కువ భాగాన్ని ఇజ్రాయెల్ ఇప్పటికే తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి తెరవాలన్నా, శాశ్వత కాల్పుల విరమణ కుదరాలన్నా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆగాలని ఇరాన్ పట్టుబడుతోంది.

# అన్నామలై బాటలో సుమతి వెంకటేశ్

### బిజెపికి రాజీనామా చేసిన పార్టీ రాష్ట్రకార్యదర్శి

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు భారతీయ జనతా పార్టీలో సంక్షోభం మరింత ముదురుతోంది. మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కే. అన్నామలై, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్ పార్టీని వీడిన కొన్ని రోజుల్లోనే, మరో కీలక నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సుమతి వెంకటేష్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక సుదీర్ఘమైన భావోద్వేగ లేఖను పంచుకున్నారు. భారమైన హృదయంతో తప్పుకుంటున్నానని.. చాలా రోజులు ఆలోచించిన తర్వాతే తాను ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు సుమతి వెంకటేష్ తెలిపారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తూ, పార్టీతో తన అనుబంధాన్ని ముగిస్తున్నానని ఆమె తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఈ పార్టీలో పనిచేయడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని కూడా సుమతి అన్నారు. అయితే, పార్టీ వీడినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, జాతీయవాదం, దేశభక్తి సిద్ధాంతాలు తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని సుమతి వెంకటేష్ స్పష్టం చేశారు. తన పదవీ కాలంలో సహకరించిన జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తమిళనాడులో బీజేపీని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లిన కె. అన్నామలై ఇటీవల పార్టీకి రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వంశపారంపర్య రాజకీయాలు, వ్యక్తిగత ఆరాధనలకు దూరంగా, సాధారణ ప్రజల రాజకీయం తీసుకురావడమే లక్ష్యంగా తాను సరికొత్త రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అన్నామలై దారిలోనే ఇప్పుడు మిగిలిన కీలక నేతలు కూడా నడుస్తుండటం తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

### భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు

### తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా..పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

# రెండున్నరేళ్లుగా తట్టెడు మట్టి తీయలేదు

### ఇప్పుడేమో హడావిడి చేస్తే ఎలా నమ్మాలి

### సిఎం తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్,

రెండున్నరేళ్లయినా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి విమర్శించారు. ఇప్పుడు పూర్తి చేస్తామని అంటే ఎలా నమ్ముతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేస్తానని అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కదిలిందని అన్నారు. ఇప్పుడు అకస్మా?త్తుగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్‌కు ప్రేమ పుట్టిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ రెండున్నరేళ్లపాటు పాలమూరు–రంగారెడ్డిని పడావు పెట్టిందని మండిపడ్డారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డికి రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టులు పూర్తి చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రైతులకు నీళు ఇవ్వలేనే సోయి లేదని అన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పాలమూరుకు ద్రోహం

### తెలంగాణ నీటిని ఎపికి దోచిపెట్టే కుట్ర

### సగునీటి సలహారుగా ఆంధ్రాప్రాంత వ్యక్తి

### మీడియా సమావేశంలో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి



కాంగ్రెస్ పాలనలో అన్ని జిల్లాల కంటే ఎక్కువ నష్టం మహబూబ్‌నగర్ కు జరిగిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ నీటిని ఆంధ్రాకు దోచిపెట్టే కుట్రలు జరుగుతున్నాయని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆంధ్రా వ్యక్తిని సాగునీటి సలహాదారుగా పెట్టి తెలంగాణకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఏపీకి నీళ్లు తీసుకుపోయి పాలమూరును ఎండబెడతారంట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిన్న మంత్రి, ముఖ్యమంత్రి మాటలకు ప్రజల నుంచి స్పందన లేదని తెలిపారు. ఇప్పటికైనా చిల్లర మాటలను సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని హితవుపలికారు. పాత చింతకాయ పచ్చడిలా రేవంత్ రెడ్డి ప్రసంగం ఉందని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్‌లో శనివారం ఉదయం మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పర్యటన గురించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఆశతో ఎదురు చూశారని తెలిపారు. కానీ ఉమ్మడి జిల్లా ప్రజలకు సీఎం ఇచ్చింది ఏమీ లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి వచ్చి కేసీఆర్ కట్టిన పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను పరిశీలించిన వెళ్లారని తెలిపారు. కర్ణాటక జల దోపిడీకి మనం నిధులు ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును సీఎం ఎందుకు వ్యతిరేకించడం లేదని నిలదీశారు. ఇప్పటికే జూరాలకు చుక్కనీరు వస్తలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులను పడావు పెడుతున్నదని విమర్శించారు. కర్ణాటకలో చర్చలు కొలిక్కి రాకుండానే బ్యారేజి కమ్ బరాజ్‌లపై ఎలా ఏరియల్ సర్వే చేశారని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు చంద్రబాబు ఎన్‌వోసీ ఇస్తే బనకచర్లపై సీఎం రేవంత్ రెడ్డి ఆలోచిస్తానని అంటున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ జల హక్కులపై చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మీరు తిరిగే రిజర్వాయర్‌లు కట్టింది కేసీఆర్ కాదా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టు నిర్మాణానికి త్తటెడు మట్టిని కూడా రేవంత్ ప్రభుత్వం తీయలేదని విమర్శించారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును డిజైన్ చేసింది 45 కిలోమీటర్ల కాలువలు అని.. అందులో41 కిలోమీటర్ల కాలువలు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మొత్తం రూ.33,500కోట్ల పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను కాంగ్రెస్ చేసిందని చెప్పుకుంటారా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు–రంగారెడ్డి పనుల జాప్యానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

# నగరంలో చల్లబడ్డ వాతావరణం

### పలు ప్రాంతాల్లో ఆకస్మిక వర్షం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్ నగరంలో శనివారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం నుంచి ఉక్కపోతతో ఇబ్బందిపడ్డ నగరవాసులకు భారీ వర్షం ఉపశమనం కలిగించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడగా, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఐటీ కారిడార్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే ఖైరతాబాద్, కోఠి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. ఉప్పల్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట, శంషాబాద్, రాజేంద్రనగర్, గోల్కొండ ప్రాంతాల్లో కూడా వర్షం కురవడంతో నగరమంతా తడిసిముద్దయ్యింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ముఖ్యంగా ఐటీ కారిడార్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, పంజాగుట్ట, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడటంతో ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు వాహనదారులు అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని సూచించారు. ఇక వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం.. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో మరికొన్ని గంటల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, నీటిమునిగిన రహదారులపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు, వర్షంతో నగరంలో ఉష్ణోగ్రతలు తగ్గి ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. హైదరాబాద్‌లో కురిసిన ఈ వర్షం వేసవి వేడిమి నుంచి నగరవాసులకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది.

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

### ముందస్తు చర్యలకు సిద్ధం కండి

### ధాన్యం కొనుగోళ్లు, సిఎం పర్యటనలపై జాగ్రత్తలు

### కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ ఆదేశాలు

హైదరాబాద్,

తెలంగాణలో వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరికలు, వరి కొనుగోళ్లు, సీఎం పర్యటనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపైనా సీఎస్ అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజాసభల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, వసతి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే

### ఇదే తమ మొదటి డిమాండ్..కొనసాగిస్తాం కూడా

### ప్రవేశ పరీక్షల అవతవకలకు బాధ్య వహించాల్సిందే

### కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే డిమాండ్

### జంతర్ మంతర్ వద్ద ధర్నా...ధర్నాలో పాల్గొన్న పర్యావరణవేత్త వాంగ్‌చుక్

న్యూఢిల్లీ,

నీట్ తదితర ప్రవేశ పరీక్షలు, రిక్రూట్మెంట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను పరిష్కరించేందుకు ప్రస్తుత విద్యా వ్యవస్థను సంస్కరించాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసింది. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ శనివారంనాడు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఈ నిరసనలకు నాయకత్వం వహించగా, ప్రముఖ విద్యావేత్త, యాక్టివిస్ట్ సోనమ్ వాంగ్‌చుక్, పార్టీ మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది సుదీర్ఘ పోరాటమని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ ఆరంభం మాత్రమేనని సీజేపీ స్పష్టం చేసింది. సీజేపీ మద్దతుదారులను ఉద్దేశించి అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంత వరకూ నిరసనలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇంకెంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేంత వరకూ అధికారులు వేచిచూస్తారని నిలదీశారు. తమ డిమాండ్ల నెరవేరేంత వరకూ ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. నిరసనలకు దిగితే జైలులో పెడతారేమోనని తన తల్లి భయపడినట్టు దీప్కే చెప్పారు. 'తమ పిల్లలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పితే ఏమవుతుందోనన్న భయం ఈ దేశంలోని ప్రతి తల్లికి ఉంది. ఈ ప్రభుత్వానికి భయపడి ఎంతకాలం బతకాలని ఆయన ప్రశ్నించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని నెలరోజుల నుంచి డిమాండ్ చేస్తున్నప్పటికీ చర్చలు తీసుకోవడం లేదని, దీనికి బదులు ఇతర అంశాలపైనే వాళ్లు దృష్టి పెట్టారని అన్నారు. సీజేపీ అకౌంట్లు హ్యాక్ చేయడం, పోస్టులు డిలీట్ చేయడం చేస్తున్నారని చెప్పారు. పోస్టులను డీలీట్ చేయవచ్చు కానీ, తమను ఏమార్చలేరని అన్నారు. పేపర్ లీక్‌లు, విద్యావ్యవస్థలో తప్పిదాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పేర్లను ఆయన చదవి వినిపించారు. విద్యార్థుల మృతికి సీజేపీ సంతాపం ప్రకటించింది. జంతర్‌మంతర్ నిరసనల్లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నుంచి ఢిల్లీకి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రను చేత్తో పట్టుకుని కనిపించారు. జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ విద్యాశాఖ మంత్రిగా ఆయన ఉండాలని కోరారు. అయితే తనకు రాజకీయాల్లో ప్రవేశించాలనే ఆలోచన లేదని వాంగ్‌చుక్ స్పష్టం చేశారు. యువకులే ఆ బాధ్యత చేపట్టాలన్నారు. రాజకీయవేత్తలు, ప్రభుత్వ అధికారుల పిల్లలు ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదవాలని తాను కోరుకుంటు న్నట్టు చెప్పారు. సీజేపీ నిరసనలకు ప్రభుత్వం అనుమతించడాన్ని ఆయన స్వాగతించారు. నిరసన తెలపడం తనకు ఇష్టం లేకున్నా న్యాయం కోసమే ఆ పని చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థలో మార్పు జరగాలని అన్నారు. కాగా, తదుపరి నిరసన ప్రదర్శనను జూన్ 23న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించే ఆలోచనలో సీజేపీ ఉంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది యువత పాల్గొని కాక్రోజ్ జనతాపార్టీకి మద్దుతగా నిలిచారు.



## నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి.



జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నీట్ (యూజీ)–2026 పునఃపరీక్ష నిర్వహణకు సంబంధించి ఢిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలంగాణ ఇన్చార్జి అభిషేక్ సింగ్, హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అత్యంత కీలకమైన పరీక్ష అని పేర్కొన్నారు. గతంలో జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈసారి పరీక్ష నిర్వహణలో గోప్యత, భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియ, పరీక్షా కేంద్రాల నిర్వహణ తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.95 లక్షల మంది అభ్యర్థులు 208 పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో అధిక సంఖ్యలో కేంద్రాలు ఉన్నందున ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అభ్యర్థుల గుర్తింపు ప్రక్రియను కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం రబీలో వరి ధాన్యం కొనుగోలు దాదాపుగా పూర్తయిందని మిగిలిన జిల్లాల్లో కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాల్సిందిగా సిఎస్ ఆదేశించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈనెల 9న పెరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా బస్సులను పంపిణీ చేయడం జరుగుతుందని, అన్ని జిల్లాల నుంచి ఈ కార్యక్రమంలో సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. మహిళా సంఘాల సభ్యుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫార్మ్స్ కుట్టించాలని, ఇప్పటికే ఆలస్యమైనందున ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నీట్ పరీక్షను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈనెల 9న మహిళా సంఘాలకు హైదరాబాదులో జరిగే బస్సుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా నుంచి బయలుదేరే సభ్యులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా మహిళా సమాఖ్య తరపున ఎలక్ట్రికల్ స్కూటీలు, ఆటో, సైకిల్స్ కొనుగోలు చేసి గట్టు మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, ఏపీడి శ్రీనివాస్, డీఎవో వీరప్ప, పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, నీట్ పరీక్ష సిటీ కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 06:

రాష్ట్రంలో నీట్–2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సిపిలు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్–2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్–2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్,




బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని, ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్టిసి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపు డిజిపి మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 1 వేయి 204 మంది అభ్యర్థులు నీట్–2026 పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకొని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు.గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌నగర్ కాలనీలో లిఫ్ట్ ప్రమాదం

### మహిళ మృతి..బాలుడికి తీవ్ర గాయాలు

హైదరాబాద్

ఖైరతాబాద్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆనంద్ నగర్ కాలనీలో ఉన్న భావన అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోగా, ఆమెతో ఉన్న మనవడు గాయపడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ ఆనంద్ నగర్ కాలనీలోని భావన అపార్ట్‌మెంట్స్ లో లిఫ్ట్‌లో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రాధ (58) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదం అపార్ట్‌మెంట్ 5వ అంతస్తులో జరిగింది. లిఫ్ట్ పూర్తిగా ఆ అంతస్తుకు చేరుకోకముందే బాధితురాలు తలుపు తెరిచింది. దీంతో ఆమె ఒక్కసారిగా లిఫ్ట్ గుంతలో పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెతో పాటు ఉన్న 13 నెలల మనవడు జియోల్ గాయపడటంతో వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటన అనంతరం అపార్ట్‌మెంట్ నివాసితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## పక్షుల సంరక్షణపై బర్డ్ వాక్

మెదక్,

ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం పోచారంలోని డీబీసీలో నిర్వహించిన బర్డ్ వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోచారం ల్యాండ్‌స్కేప్‌లో గొప్ప పక్షి వైవిధ్యం, సహజ వారసత్వం ఉందని దీనిని కాపాడేందుకు బర్డ్ వాక్ నిర్వహించామన్నారు.

## ఈవీఎంల భద్రతకు అత్యంత ప్రాధాన్యత:: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి

### సంగారెడ్డి ఈవీఎం గోడౌన్ త్రైమాసిక తనిఖీ నిర్వహణ

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత మరియు భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న



ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు) గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీత పాల్గొన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు గోడౌన్ సీళ్లను తెరిపించి, ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. యంత్రాల భద్రత, నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాల అమలు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల పరికరాల నిర్వహణలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఈవీఎం గోడౌన్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, మాస మరియు త్రైమాసిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ జైరాం నాయక్, పోలీసు శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిగ్ వర్కర్లుగా మహిళలు

### స్త్రీ రైడ్ ప్రోగ్రామ్ కింద 55మందికి శిక్షణ

### 'స్త్రీ రైడ్' ప్రాజెక్టును ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్,

గిగ్ వర్కర్లలో ఇప్పుడు మహిళలు కూడా చేరబోతున్నారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో స్త్రీ రైడ్స్‌ను తీసుకొచ్చామని పేర్కొన్నారు. 55 మంది మహిళలకు డ్రైవింగ్ నేర్పించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పుకొచ్చారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఆత్మవిశ్వాసం, సమాజంలో వారి భద్రతను పెంపొందించడమే ధ్యేయంగా తెలంగాణ పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విమెన్ సేఫ్టీ వింగ్, రాష్ట్ర రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'స్త్రీ రైడ్' ప్రాజెక్టును హైదరాబాద్‌లో డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. మహిళలు రవాణా, డెలివరీ రంగాల్లో స్వయం ఉపాధి సాధించేలా ప్రోత్సహించేందుకు ఈ–బైక్స్, ఈ–ఆటోలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తొలి విడతలో 55 మంది మహిళలకు స్త్రీ రైడర్లుగా అవకాశం కల్పించారు. అంబర్‌పేట పోలీస్ లైన్స్‌లో వీరికి టూ వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చారు. 55 మంది మహిళలకు ఈమేరకు డ్రైవింగ్ లైసెన్సులు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు సురక్షిత రవాణా సేవలు అందించేలా ఈ కార్యక్రమం చేపట్టారు. జొమాటో, స్విగ్గీ తరహా డెలివరీ సేవల్లో మహిళల భాగస్వామ్యంపై డీజీపీ హర్షం వ్యక్తం చేశారు. నాలుగు నెలల్లో మహిళా రైడర్ల




సంఖ్యను మూడింతలు పెంచాలన్నారు. మహిళల ఉపాధి, సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు గిగ్ వర్క్‌లో పురుషులు ఉండేవారని, ఇప్పటినుంచి మహిళలు కూడా రాబోతున్నారని తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారిత సాధించాలని ఆనంద్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ చరిత్రలో లా అండ్ ఆర్డర్ పోలీసుస్టేషన్‌కు.. మహిళా ఎస్‌హెచ్‌వో లేరని డీజీపీ ఆనంద్ వివరించారు. తాను హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహిళా ఇన్‌స్పెక్టర్లను ఎస్‌హెచ్‌వోలుగా నియమించానని ప్రస్తావించారు. ఇప్పుడు 55 మంది మహిళలు ప్యాసింజర్ రవాణా సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో తెలంగాణ అంతటా లాజిస్టిక్, కార్గో, డెలివరీ సర్వీసెస్‌లో మహిళా డ్రైవర్లకు అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. దేశ జీడీపీ పెరగాలంటే మహిళలు కూడా ధైర్యంగా బయటకు వచ్చి పని చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## గండిపేట భూకబ్జా కేసు

### వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లాకు 14 రోజుల రిమాండ్

### చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

హైదరాబాద్,

గండిపేట భూకబ్జా కేసులో అరెస్టైన వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుకు ఉప్పరపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు ఆయనను చంచల్‌గూడా జైలుకు తరలించారు. ఈ కేసు తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, భూకబ్జా కేసులో నిందితుడిగా ఉన్న బొల్లా బ్రహ్మానాయుడిని సైబరాబాద్ పోలీసులు తమిళనాడులోని కాంచీపురంలో అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్‌కు తీసుకువచ్చి నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో భాగంగా స్టేట్‌మెంట్ నమోదు చేసిన అధికారులు, ఆ తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. బొల్లా బ్రహ్మానాయుడిని నార్సింగి పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారనే సమాచారం అందడంతో వైసీపీ కార్యకర్తలు, ఆయన అనుచరులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా పోలీస్ స్టేషన్‌లోకి ఎవరినీ అనుమతించ లేదు. దీంతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నార్సింగి పోలీస్ స్టేషన్ నుంచి బొల్లా బ్రహ్మానాయుడిని కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉప్పరపల్లి కోర్టుకు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వాదనలు విన్న కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం చంచల్‌గూడా జైలుకు పంపించారు. గండిపేట భూకబ్జా కేసులో ఇప్పటికే ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. బొల్లా బ్రహ్మానాయుడు అరెస్టుతో మొత్తం అరెస్టుల సంఖ్య ఆరుకు చేరాయి. ఈ కేసులో మరికొంతమందిని కూడా విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భూకబ్జాకు సంబంధించిన పలు కోణాల్లో సైబరాబాద్ పోలీసులు విచారణ చేపట్టారు. భూముల ఆక్రమణ, పత్రాల వ్యవహారం, సంబంధిత వ్యక్తుల పాత్ర వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా మరిన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. గండిపేట భూకబ్జా కేసులో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడి అరెస్ట్, అనంతరం కోర్టు రిమాండ్ విధించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులకు బుద్ధి

### సొంతింటిని వృద్ధులకు అప్పగించిన అధికారులు

మిర్యాలగూడ

వృద్ధ తల్లిదండ్రులను దూరం కొట్టిన కొడుకులకు కలెక్టర్ గట్టి బుద్ధి చెప్పారు. వారి ఇంటిని వారికి స్వాధీనం చేయించారు. వివరాల్లోకి వెళితే..నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఇంజం చంద్రకళ భర్త రమణారెడ్డి(70) వయోవృద్ధులు. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉంది. వారి విద్యాభ్యాసం, పెళ్లిళ్లు వంటి బాధ్యతలు అన్ని నిర్వర్తించడం జరిగింది. వీరికి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఇంజంవారిగూడెంలో వ్యవసాయ భూమి, మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఓ ఇళ్లు కలదు. వీరి పేరు మీద ఉన్నటువంటి ఇంటిలో కుమారుడు గత ఐదేండ్లుగా నివాసం ఉంటూ తల్లిదండ్రులను రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. పక్షవాతం, మోకాళ్ల ఆపరేషన్, ఇతర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న వయోవృద్ధులు ఆర్డీఓ ట్రిబ్యునల్ అలాగే అప్పిలేట్ ట్రిబ్యునల్, సీనియర్ సిటిజెన్స్ చట్టాన్ని ఆశ్రయించడంతో వయోవృద్ధుల చట్టం 2007ను అనుసరించి జిల్లా కలెక్టర్ గత నెల 15వ తేదీన సదరు ఆస్తిని వారికి స్వాధీనపరచాలని ఉత్తర్వులు జారీ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఏటేటా పెరుగుతున్న పర్యావరణ విధ్వంసం!

ఏటా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా..మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏటా జూన్ 5న మొక్కలు నాటడం, ఫోటలకు పోజులు ఇవ్వడం, సైకిల్ తొక్కడం వంటివన్నీ చేస్తున్న పాలకులు చిత్తశుద్ధితో పర్యావరణ పరిరక్షణ చర్యలకు పూనుకోవడం లేదు. పర్యావరణ విధ్వంసాన్ని ఆపేందుకు ఉపక్రమిచకపోవడం వల్ల ఎల్‌నినో లాంటి సమస్యలు ఉత్పాతంలా వచ్చి పడుతున్నాయి. ఈ యేడు కూడా నైరుతి ఆలస్యంగా ప్రవేశించింది. ఇంకా ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఒకప్పుడు జూన్ మాసం వచ్చే వరకు జోరు వర్షాలు పడేవి. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు ఎక్కడా కానరావడం లేదు. పెరుగుతన్న జనాభే పర్యావరణ విధ్వంసానికి మొదటి చేటుగా గుర్తిచాలి. పెరిగన జనాభా తమ అవసరాల కోసం పర్యవరణ విధ్వంసానికి పాల్పడుతోంది. దీనికి పాలకులే బాధ్యత వహించాలి. ఊరూరా చెరువులను మింగేస్తున్నారు. ఇసుకను,మట్టిని తోడస్తున్నారు. చెట్లను ఎడాపెడా నరికేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. కొండలను ఆనవాళ్లు లేకుండా చేసేస్తున్నారు. నదీ, సముద్ర జలాలను కలుషితం చేస్తున్నారు. నాలాలను ఆక్రమిస్తున్నారు. ఇవన్నీ కూడా పర్యావరణ విధ్వంసానికి పరాకాష్ఠగా చూడాలి. పర్యావరణం అంటే భూమి, నీరు, గాలి, చెట్లు, జీవ జంతు జాతుల రూపంలో మన చుట్టూ ఉన్నది ప్రకృతి అని అర్థం చేసుకోలేక పోతున్నాం. అడవుల విధ్వంసం వల్ల చిరుతలు, పెద్దపులుల జానావాసాల్లోకి వచ్చి పడుతున్నాయి. పంచభూతాలను రక్షించుకోవడం అన్నది మానవ మనుగడకు, అభివృద్ధికి అత్యంత ఆవశ్యకం. మన చుట్టూ ఉన్న బాహ్య పర్యావరణం, రెండవది అంతర్గత పర్యావరణం. ఈ రెండింటినీ కూడా భగవంతుడే సృష్టించాడు. ఈ రెండింటి మధ్య సంబంధం ఉంది. దానిని మనం అర్థం చేసుకోవడం లేదు. పర్యావరణంలో జీవనానికి హాని




కలిగించే భౌతిక, రసాయనిక, జీవ సంబంధమైన పదార్థాలు అవసరానికి మించిన పరిమాణంలో పోగయ్యాయి. దీనివల్ల ప్రతీ చోట వీటి సాంద్రత పెరిగి, పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడి కాలుష్యం సంభవిస్తోంది. అందుకే నేడు ఈ పర్యావరణానికి నష్టం వాటిల్లుతోంది, దీనికి కారణం కాలుష్యం. హోలీ, దీపావళి, శరత్ పూర్ణిమ, వైశాఖి, మకర సంక్రాంతి, జన్మాష్టమి,రామ నవమి వంటి పర్వదినాలు ఆయా ఋతువులను అనుసరించి ప్రకృతి గొప్పతనాన్ని, సౌందర్యాన్ని మనకు తెలియ చేస్తున్నాయి. భారతీయ మహర్షులు యావత్ ప్రకృతిని, ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించారు. సౌరశక్తిని సూర్యదేవునిగా కొలిచారు. భారతీయ సంస్కృతిలో జలాన్ని కూడా దేవీ స్వరూపం గా భావించారు. నదులను జీవనదాయిని అయిన మాతలుగా భావించారు. అందుచేతనే ప్రాచీన సంస్కృతి నదీ తీరాల వెంబడి ఉద్భవించి ముందుకు కొనసాగింది. భారతీయ సంస్కృతిలో అరటి, రావి, మర్రి, తులసి, మామిడి మొదలైన చెట్లను పూజిస్తారు. వీటిని రక్షించుకోవడం కోసమే వీటిని పూజించేవారు. చెట్టు జాతులను ఇలా పూజించి రక్షించుకోవడం మన సంస్కృతికి మూలాధారం. పర్యావరణం అంటే మనల్నీ, మనపరిసరాలనూ, చెట్టూ,పుట్టా, గాలీ, నీరు, కొండాకోనా, వాగూవంకా,పిట్టాపిచికా, అన్నిటినీ రక్షించుకోవడం అన్న అర్థంలో చెప్పారు. అయితే కాలక్రమేణా మనమే మన పరిసరాలను దెబ్బతీసు కుంటూ వస్తున్నారు. ఏది చేసినా ఆలోచన చేయడం లేదు. పాలకుల విధ్వంసకర విధానాలవల్ల భారతదేశంలో పర్యావరణం దెబ్బతింటోందనడంలో సందేహం లేదు. పర్యావరణ పరిరక్షణలో కఠిన చట్టాలు ఉండాల్సిందే. వాటిని అమలు చేయాల్సిందే. కానీ అలా జరగడం లేదు. జూన్ 5న విశ్వవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. దీన్ని పురస్కరించుకొని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ జాగృతపరిచే ప్రయత్నాలు చేస్తుంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 1972లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ సమ్మేళనం ఒకటి నిర్వహించింది. అన్ని దేశాలను ఆహ్వానించింది. స్వీడన్ లో నిర్వహించిన ఈ సమ్మేళనంలో సుమారు 119 దేశాలు పాల్గొన్నాయి. అలా ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కలిగించడం అని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. భూగోళంపై 80శాతం జలం విస్తరించి ఉంది. అయినప్పటికీ తాగడానికి ఉపయోగపడే శుద్ధమైన నీరు దొరకడం లేదు. స్వచ్ఛమైన నీటి లభ్యత మూడు శాతం కంటే తక్కువగా ఉంది. ఎక్కువ శాతం నీరు కలుషితమై లేదా ఉప్పు నీటి రూపంలో ఉంది. లభించే కొద్దిపాటి శుద్ధజలం మానవ చర్యలవల్ల పనికిరాకుండా పోతోంది. దీనివల్ల కేవలం మనుషులేకాక సమస్త ప్రాణికోటి, ముఖ్యంగా జలచరాలు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. భూగర్భజల కాలుష్యాన్ని ఆపడానికి మనం తీవ్రంగా ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే వ్యవసాయానికి, త్రాగడానికి స్వచ్ఛమైన నీరు అత్యంత ఆవశ్యకం. జలాన్ని సంరక్షించడం, పరిశుభ్రంగా ఉంచడం మనందరి నైతిక బాధ్యత. మన సంస్కృతిలో నదులను మాతగా పూజిస్తారు. కానీ తల్లిగా భావించే గంగ, యమున, గోదావరి వంటి నదుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చూడవచ్చు.నివాస ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు, చెత్త చెదారం, పరిశ్రమల నుండి వచ్చే విషతుల్య రసాయనాలు నదులలో కలుస్తున్నా, పాలకులు పట్టించుకోవడంలేదు. ప్రజలు అంతకు మించి అన్నట్లు మిన్నకుంటున్నారు. దీని పర్యవసానంగా దేశంలో ఉన్న ప్రముఖ నదులన్నీ పెద్ద మురికి కాలువలుగా మారిపోయాయి. కాబట్టి నదులను కాపాడుకోవడానికి మనమంతా సంకల్పబద్ధులం కావాలి. వృక్షాలను నిర్దాక్షిణ్యంగా నరికి వేయడం కారణంగా నీటిని సంరక్షించే వృక్షజాతులు తరిగిపోయి అనావృష్టి సమస్య ఉత్పన్నమవుతుంది. కాబట్టి పట్టణాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి. నదుల కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వాటిని సంరక్షించుకోవాలి. ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ, వాహనాల నుండి వచ్చే పొగతో వాయు కాలుష్యం పెరిగిపోతోంది. మానవ ప్రేరిత చర్యల వల్ల వాతావరణంలో కొన్ని విషపూరితమైన వాయువులు చేరి, ప్రాణవాయువు తగ్గిపోతోంది. మనకు జీవితాన్ని ప్రసాదించి, జీవనం కోసం ఉపయోగ పడుతున్న భూమిని తన స్వార్థ ప్రయోజనాలు, సుఖభోగాల కోసం అనేక రకాలుగా నష్టపరుస్తున్నాడు. ఆహారం, జీవనాన్ని ఇచ్చే భూమిని నాశనం చేస్తున్నాడు. గృహ వ్యర్థాలు, చెత్తాచెదారం వల్ల భూసారం దెబ్బ తింటోంది. మన దేశంలో ప్రతి రోజూ 15 వేల టన్నుల కంటే ఎక్కువగా చెత్త ఉత్పత్తి అవుతోంది. వివిధ రకాల ప్లాస్టిక్ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాల వరకు భూమిలో నాశనం కాకుండా నిల్వ ఉండి భూమి ఉత్పాదక శక్తిని తగ్గిస్తున్నాయి. పశు పక్ష్యాదులు వీటిని తినడం వల్ల చనిపోతున్నాయి. పెరుగుతున్న జనాభా, తరుగుతున్న ఉత్పాదకత మానవ జాతి మనుగడకే ప్రమాదం. దీని ప్రభావం పర్యావరణంపై పడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణకు పాలుపడాల్సిన అవసరం ఉంది.

# సింగిల్ యూస్ ప్లాస్టిక్ మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన

**అక్షర కలం సిద్దిపేట జూన్ 06:**

తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు" ను పురస్కరించుకొని శనివారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ఇందిరానగర్ కాలనీ స్కూల్ పిల్లలకు నాటు యూస్ సింగిల్ యూస్ ప్లాస్టిక్ మరియు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అనంతరం స్కూల్ పిల్లలతో గ్రీన్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీలో సే నో టు ప్లాస్టిక్ ప్లాస్టిక్ లిట్టర్ మరియు ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ స్లోగన్స్ చెప్పుకుంటూ ఇందిరానగర్ కాలనీ మరియు మార్కెట్ రోడ్ లో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల శ్రీ ఏ రాజ ప్రభాకర్ రెడ్డి మరియు టి రవీందర్ కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త, ఎన్జీవో




సభ్యుడు,స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ శాస్త్రవేత్త రవీందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నేటి బాలలే రేపటి పౌరులు కావున స్కూల్ లోనే వారికి ఈ ప్లాస్టిక్ మహమ్మారిపై అవేర్నెస్ కల్పించడం వల్ల అనర్థాలు తెలుసుకొని దానికి ఆల్టర్నేట్ నార సంచులు బట్ట సంచులు మరియు విస్తీరాకులతో చూసిన ప్లేట్లు వుడెన్ గ్లాసెస్ వుడెన్ స్పూన్స్ మరియు క్లే పాత్రలు ఇలా పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని తెలియజేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబిస్తూ భావితరాలకు మంచి గాలి, నీరు, నేల అందించాలని ఆయన తెలియజేశారు అనంతరం అందరికీ క్యాపులు మరియు బట్ట సంచులు అందజేయడం జరిగింది అని తెలియజేశారు.

## సెల్ టవర్ మాకొద్దు బాబోయ్



**అక్షర కలం సిద్దిపేట జూన్ 06:**

గ్రామ ప్రజలకు ముఖ్య గమనిక ?మన పాఠశాల (వీరాలా బడ్డిపడగ) ఆవరణలో ఉన్న సెల్ టవర్ తొలగింపు గురించి. ?మన గ్రామంలోని పాఠశాల ఆవరణకు ఆనుకొని ఏర్పాటు చేసిన సెల్ టవర్ వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి, ముఖ్యంగా రేడియేషన్ ప్రభావం వల్ల ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పాఠశాల కమిటీ వారు గుర్తించారు.?విద్యార్థుల భవిష్యత్తు మరియు ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఆ సెల్ టవర్‌ను తక్షణమే తొలగించాలని కోరుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ గ్రామ సర్పంచ్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయాన్ని తెలియజేసే వినతి పత్రం యొక్క ప్రతిని "పై ఫోటో "లో చూడవచ్చు.?మన పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత. ఈ విషయంలో గ్రామస్తులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాము.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా జోగేశ్వర్ జాదవ్ బాధ్యతలు




**అక్షర కలం సిద్దిపేట జూన్ 06:**

జిల్లా రవాణా శాఖ అధికారిగా జోగేశ్వర్ జాదవ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా కలెక్టర్ కె హైమావతిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.మన జిల్లాలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో రవాణా శాఖను రాష్ట్రంలోనే ముందు వరసలో నిలిపేలా పనిచేయాలని సూచించారు. ఇదివరకు డిటిఓ పనిచేసిన లక్షణ్ మంచిర్యాల జిల్లాకు బదిలీపై వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏంవిఐ శివ,స్వప్న తదితరులు ఉన్నారు.

## "పొలం లోని వరి కొయ్యలు కాల్చిన 8 మంది రైతుకు" ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా

**కథలపూర్ జూన్ 6 (అక్షర కలం)**



పంట వ్యర్థాలను, వరి కొయ్యలను తగులబెట్టడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వం మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఎంత చెప్పినప్పటికీ కొందరు రైతులు మాత్రం పద్ధతి మార్చుకోవడం లేదని అన్నారు తాజాగా జగిత్యాల జిల్లాలో నిబంధనలు ఉల్లంఘించి కథలపూర్ మండలం రాజారాంతండా గ్రామంలో తన పొలం లోని వరి కొయ్యలు కాల్చిన రైతుకు గ్రామ కార్యదర్శి రూ. 5000 జరిమానా విధించారు. వరి కొయ్యలను కాల్చిన ఎనిమిది మంది రైతులకు భారీగా జరిమానా విధించారు భవిష్యత్తులో కూడా ఎవరైనా వరి కొయ్యలు లేదా ఇతర పంట అవశేషాలను కాల్చితే నిబంధనల ప్రకారం మరింత కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తెలిపారు.

## గ్రామ సభల ద్వారా సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 06:**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక గ్రామ సభల ద్వారా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ జరుపుల సాయికిరణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ప్రత్యేక అధికారి వేదాల శ్రీనివాస్, తాళ్ల గురజాల ఎ ఎస్ఐ బాబాజీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక గ్రామసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ – మన సంరక్షణ, మొక్కల పెంపకం – వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరద నిర్వహణ – భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో మురుగు కాలువ నిర్మాణం, అంగన్వాడీ పాఠశాల నిర్మాణం కోసం కావలసిన భూమి, చెరువు వద్ద తూముల మరమ్మత్తు, ప్రమాదకరంగా ఉన్న వంగిన, విరిగిన విద్యుత్ స్తంభాలు, వ్రేలాడే, తెగిన విద్యుత్ తీగలు ఇతర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నీటి వృథాను అరికట్టి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఖాతా లలో నగదు చోరీకి గురైన వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో నిర్మాణాధినంగా ఉన్న నూతన ఈఎల్ఎస్ఆర్, నీటి శుద్ధి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. బెల్లంపల్లి ప్రాంత ప్రజలకు మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం కోసం అమృత్ 2.0 పథకం క్రింద 63 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పథకం కార్యాచరణ వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ ఆర్ రాజ నరేందర్, ఎఈఓ గౌసియా బేగం, పంచాయతీ కార్యదర్శి స్నిగ్ధ, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల

**జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగుల నింపాలనే సంకల్పంతో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గద్వాల నియోజకవర్గ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఎమ్మెల్యే చేతిల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు, మార్కెట్ చైర్మన్ నల్ల హనుమంతు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, వై శ్రీనివాసరెడ్డి, చక్రధర్ రెడ్డి, సర్పంచులు తుమ్ కృష్ణారెడ్డి, వినోద్, కే భగవంత్, ఉప సర్పంచ్ చాపల కండ్ల కర్రెన్న, నాయకులు పోలీస్ తిమ్మప్ప, మాజీ సర్పంచ్ ప్రతాప్,అడవి రావుల చెరువు కర్రెన్న, కుమ్మరి కిష్టన్న, తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన గట్టు మండల కేంద్రం... ప్రజా పాలన – ప్రగతి నివేదిక బస్సు యాత్రకు విశేష స్పందన


**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గట్టు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి నివేదిక బస్సు యాత్రకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళలు, రైతులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి సరిత తిరుపతయ్య పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీమతి సరిత తిరుపతయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, నిరుపేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఇంటింటికి చేర్చడమే ప్రజా పాలన – ప్రగతి నివేదిక బస్సు యాత్ర ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించడం, అభివృద్ధి ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేయడంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గద్వాల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి అందిస్తున్న ఆదరణ చూస్తుంటే, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సాధన, గద్వాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని శ్రీమతి సరిత తిరుపతయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో....కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,గద్వాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆర్, తిరుమలేష్, ఓబీసీసీ మాజీ చైర్మన్ నల్ల రెడ్డి, గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ మాబాషా, గౌస్, వరలక్ష్మి మహిళా కాంగ్రెస్, డి ర్ శ్రీధర్,డీసీసీ జనరల్ సెక్రటరీ శెట్టి ఆత్మకూరు లక్ష్మన్న ,పెద్దపల్లి సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి, ఎస్ సి సెల్ అధ్యక్షులు దినేష్, డీసీసీ సభ్యులు,మండల అధ్యక్షులు, సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట




# రోహిత్, కోహ్లీ వన్డే సిరీస్ ఆడతారా?

## ఫిట్‌నెస్‌పై కొనసాగుతున్న సస్పెన్స్

అఫ్ఘానిస్థాన్‌తో జూన్ 13 నుంచి ప్రారంభం కానున్న 3 వన్డేల సిరీస్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడతారా లేదా అనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. గాయాల కారణంగా వీరిద్దరూ దూరమవుతున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే స్పందించారు. ఫిట్‌నెస్ ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయని, వైద్య బృందం నివేదిక ఆధారంగా త్వరలోనే అధికారిక నిర్ణయం ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు. టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ .. ప్రస్తుతం టెస్ట్, టీ20లకు గుడ్‌బై చెప్పి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జరిగే ప్రపంచకప్‌లో ఆడటమే లక్ష్యంగా వీరిద్దరూ అడుగులు వేస్తున్నారు. ఇక స్వదేశంలో జూన్ 13 నుంచి అఫ్ఘానిస్థాన్‌తో భారత్ వన్డే సిరీస్‌లో ఆడనుంది. మొత్తంగా మూడు వన్డే మ్యాచ్‌లు ఈ సిరీస్‌లో జరుగుతాయి. ఇందుకోసం ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ రోహిత్, కోహ్లీలు ఈ సిరీస్‌లో ఆడేది అనుమానంగా మారింది.ధర్మశాల వేదికగా తొలి వన్డే జరగనుంది. శుభమన్ గిల్ నాయకత్వంలో భారత జట్టు ఈ సిరీస్‌లో తలపడనుంది. అయితే గాయాల కారణంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వన్డే సిరీస్‌కు దూరమవుతారనే ప్రచారం జరుగుతోంది. దీనిపై రకరకాల వార్తలు వస్తున్నాయి. రోహిత్ దూరమయ్యాడని.. కోహ్లీ ఆడతాడా లేదా అనేది తేలాల్సి ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటే ఈ విషయంపై అప్‌డేట్ ఇచ్చాడు. "బయట ఎలాంటి చర్చ జరిగినా అనవసరం. అధికారికంగా మేం త్వరలోనే సమాచారం ఇస్తాం. విరాట్ కోహ్లీ లేదా రోహిత్ శర్మ వంటి పెద్ద ఆటగాళ్లు సిరీస్‌లో ఆడకపోవడం బిగ్ న్యూస్ అవుతుందని తెలుసు. ఫిట్‌నెస్‌కు సంబంధించి ప్రోటోకాల్స్ అందరికీ ఒకేలా ఉంటాయి. సిరీస్ ప్రారంభానికి ఇంకొంత సమయం ఉంది. ఆలోగా మేం నిర్ణయం తీసుకుంటాం. ఫిట్‌గా ఉంటే తుది జట్టులో ఉంటారు. లేకపోతే అందుకు తగినట్టుగా మార్పులు చేసుకుంటాం. వైద్య బృందం నిర్ణయం తర్వాత.. ఆయా ఆటగాళ్ల పరిస్థితిపై అధికారికంగా స్పందిస్తాం" అని టెన్ డస్కటే చెప్పాడు.

# వైభవ్ సూర్యవంశీకి టీమిండియా పిలుపు?

ఐపీఎల్ వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీని టీమిండియాలోకి తీసుకురావాలనే వాదన చాలా బలంగా వినిపిస్తోంది. లెజెండ్రీ క్రికెటర్ల దగ్గర నుంచి సామాన్య అభిమాని వరకూ వైభవ్ టీమిండియాలోకి రావాలనే కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ కూడా అటువైపు అడుగులు వేస్తోంది. సూర్యవంశీకి జాతీయ జట్టులో చోటు కల్పించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ కూడా తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా సూర్యకుమార్ యాదవ్ స్థానంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్‌ను ఆడించాలని చూస్తోంది. టీమిండియా టీ20 వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ శకం ఇక దాదాపు ముగిసినట్టే. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్‌ను టీమిండియా టీ20 కెప్టెన్‌గా తొలగిస్తున్నారనే వార్తలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆ ప్లేస్‌లో సర్పంచ్ సాబ్ శ్రేయాస్ అయ్యర్‌ను నూతన కెప్టెన్‌గా నియమిస్తున్నారని కూడా తెలుస్తోంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024, 2026లో వరుసగా రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్.. ఇప్పుడు మూడోసారి టైటిల్ గెలిచి రికార్డు సృష్టించాలని ఉంది. దాంతో టీ20 వరల్డ్‌కప్ 2028 టార్గెట్‌గా బీసీసీఐ అడుగులు వేస్తోంది. ఆ క్రమంలోనే సూర్యకుమార్ యాదవ్‌ను తప్పించనున్న బీసీసీఐ.. యువ ఆటగాళ్లు, అనుభవం ఉన్న ప్లేయర్లతో జట్టును సిద్ధం చేయాలని ఫిక్స్ అయినట్టుంది. ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీతో పాటు రెండుసార్లు ఆర్సీబీని ఛాంపియన్‌గా నిలిపిన రజత్ పటిదార్‌ను టీ20 జట్టులోకి తీసుకురావాలని బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. కేవలం 15 ఏళ్ల వయస్సులోనే జాతీయ జట్టులో చోటు కల్పించడం సరైనదేనా? అనే చర్చ జరుగుతున్నప్పటికీ.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ మాత్రం సూర్యవంశీకి టీమిండియా క్యాప్ అందించాలని చాలా సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను పూర్తిగా తొలగిస్తే అతని స్థానంలో నెంబర్ 4లో రజత్ పటిదార్‌ను ఆడిస్తే బాగుంటుందేమో అని బీసీసీఐ పరిశీలిస్తోంది. పటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ వరుసగా రెండు ఐపీఎల్ టైటిల్స్ గెలవడమే కాకుండా.. కెప్టెన్ ధోనీ, రోహిత్ శర్మ సరసన కూడా నిలిచాడు. దాంతో పాటు ఐపీఎల్ 2026లో కెప్టెన్‌గా సక్సెస్ కావడమే కాకుండా 192.69 స్ట్రయిక్ రేట్‌తో 501 పరుగులు కూడా చేసి సత్తా చాటాడు. టీమిండియాలోకి వైభవ్‌ను వీలైనంత త్వరగా తెచ్చేందుకు బీసీసీఐ చాలా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే సూర్యవంశీని ఈ నెలలో శ్రీలంకలో జరగనున్న ఇండియా – ఏ, అఫ్ఘనిస్థాన్ – ఏ, శ్రీలంక – ఏ మధ్య జరగనున్న ట్రై సిరీస్‌కు కూడా స్క్వాడ్‌లో సెలెక్ట్ చేశారు. ఈ సిరీస్‌లో వైభవ్ తన సత్తా చాటితే రానున్న కాలంలో టీమిండియాలో అడుగుపెట్టడం ఖాయమనే చెప్పొచ్చు.



# హర్మన్‌ప్రీత్ ఖాతాలో మరో వరల్డ్ రికార్డు

క్రికెట్ అంటేనే ఇండియా పేరు మార్మోగిపోతోంది. అది ఏ ఫార్మెట్ కాని.. రికార్డులు తిరగరాస్తున్నారు. భారత మెన్ క్రికెట్ జట్టుతో సమానంగా విమెన్ క్రికెట్ జట్టు కూడా పటిష్టంగానే ఉంది. ఇక భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ప్రపంచ రికార్డు సృష్టించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా హర్మన్‌ప్రీత్ కౌర్ సరికొత్త చరిత్ర లిఖించారు. ఇప్పటి వరకు న్యూజిలాండ్ క్రీడాకారిణి సుజీ బేట్స్ (367 మ్యాచ్‌లు) ఆడి టాప్ ప్లేసులో ఉండగా.. ఇంగ్లండ్‌లోని టాంటన్‌లో మంగళవారం జరిగిన మూడో టీ20 మ్యాచ్ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ కెరీర్‌లో 368వ అంతర్జాతీయ మ్యాచ్ పూర్తి చేసుకుంది. దీంతో న్యూజిలాండ్ ప్లేయర్ పేరుతో ఉన్న రికార్డును అధిగమించారు. ఈ జాబితాలో సుజీ బేట్స్ రెండో స్థానంలో ఉండగా ఆస్ట్రేలియాకు చెందిన ఎల్లీస్ పెర్రీ (357 మ్యాచ్‌లు) మూడో స్థానంలో కొనసాగుతున్నారు. 2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన 37 ఏళ్ల హర్మన్‌ప్రీత్ పంజాబ్‌కు చెందిన ఆల్‌రౌండర్. ప్రస్తుతం విమెన్ టీమిండియా జట్టు సారథిగా ఉంది. ఇప్పటివరకు 7 టెస్టులు, 164 వన్డేలు, 197 టీ20 మ్యాచ్‌లు ఆడారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 1–2 తేడాతో కోల్పోయినప్పటికీ నిర్ణయాత్మకమైన ఆఖరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ హాఫ్ సెంచరీతో రాణించడం విశేషం. 2025లో భారత జట్టుకు తొలిసారిగా మహిళల ప్రపంచకప్ అందించిన కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. అంతే కాదు విమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు పలు టైటిళ్లు సాధించిపెట్టిన భారత మహిళల క్రికెట్ సారథిగా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. ఇక ఆట పరంగా చూసుకుంటే కూడా కౌర్ బ్యాటింగ్, బౌలింగ్ తో పాటు కెప్టెన్సీని కూడా సమర్ధవంతంగా పోషిస్తూ ఆల్‌రౌండర్ ప్రతిభను చాటుకుంటోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించడంపై సహచర క్రీడాకారులు, జట్టు ప్రధాన కోచ్ అభినందనలు తెలిపారు. మహిళల క్రికెట్‌లో అంతర్జాతీయ మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో ఆమె స్థిరత్వం, అంకితభావానికి ఈ రికార్డు నిదర్శనమని క్రీడా వర్గాలు ప్రశంసిస్తున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా

## 'బుక్ మై షో'లో గంటకు 40వేల టికెట్స్ బుక్


ప్రస్తుతం సోషల్ మీడియాలో 'పెద్ది' మేనియా కనిపిస్తోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకొని హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకువచ్చిన విషయం తెలిసిందే. రిలీజ్‌కు ముందు నుంచే టికెట్ బుకింగ్స్‌లో జోరు చూపిన చిత్రం విడుదల అనంతరం కూడా అదే కొనసాగిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ 'బుక్ మై షో'లో 'పెద్ది'కు గంటకు 40వేల టికెట్స్ బుక్ అవుతున్నాయి. 2023లో బుక్‌మై షో ప్రవేశపెట్టిన 'అవర్లీ ట్రెండింగ్' ఫీచర్ తర్వాత.. ఈ 40 వేల మార్క్‌ను దాటిన చిత్రాల జాబితాలో ఇప్పటివరకు మూడు సినిమాలు మాత్రమే ఉన్నాయి. కల్కి 2898 ఏడీ, సలార్, పుష్ప తర్వాత స్థానంలో 'పెద్ది' నిలిచింది. మొదటిరోజే ఈ మార్క్‌ను చేరుకొని రికార్డు సృష్టించింది. కర్ణాటకలో జరిగిన ప్రీమియర్ షోల ద్వారా 'పెద్ది' భారీ వసూళ్లను సాధించి, టాలీవుడ్‌లోని పలు అగ్రహీరోల చిత్రాల రికార్డులను తిరగరాసింది. ప్రీమియర్స్‌లో రూ.3.2 కోట్లు వసూలు చేసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. దీంతో అక్కడ ప్రీమియర్ కలెక్షన్స్ సాధించిన మొదటి తెలుగు సినిమాగా నిలిచింది. గతంలో విడుదలైన 'ఓజీ' (రూ.2.72 కోట్లు), 'రాజా సాబ్' (రూ.2.61 కోట్లు), పుష్ప 2 (రూ.2.55 కోట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్‌గా నిలిచాయి. ముఖ్యంగా 'చికిరి చికిరి' పాట విడుదలైన రెండు వారాలకే 10 కోట్లకు పైగా వ్యూస్‌తో ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే, ఈ పాట లిరిక్స్‌లో 'సరుకూ సామాన్లు' అనే పదంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో టీమ్ ఈ పదాన్ని మార్చినట్లు తెలుస్తోంది. థియేటర్‌లలో దీనికి బదులుగా 'సొగసు సింగారం' అని చేర్చారని నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ స్పోర్ట్స్ డ్రామాకు ఏఆర్ రెహమాన్ సంగీతం హైలైట్‌గా నిలిచింది.

# నా మనసంతా పెద్ది చుట్టే తిరుగుతోంది

## పొలాచ్చి లో ఉండిపోవడంతో రాలేక పోయా

## పెద్ది విజయంపై చిరంజీవి అభినందనలు

తాను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా తన మనసంతా 'పెద్ది' దగ్గరే ఉందని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' నేడు ప్రేక్షకుల ముందుకువచ్చి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఒక తండ్రిగా, నటుడిగా తనకెంతో గర్వంగా ఉందంటూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఈసందర్భంగా చిత్రబృందాన్ని అభినందించారు. నేను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నా కూడా నా మనసంతా 'పెద్ది' దగ్గరే ఉంది. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం చరణ్ పడిన కష్టం, పెట్టిన శ్రద్దాసక్తులు అన్నీ దగ్గర నుంచి చూశాను. ఈ రోజు ప్రేక్షకుల ప్రేమ, ప్రశంసలు చూస్తుంటే ఒక తండ్రిగా మాత్రమే కాదు, ఒక నటుడిగా కూడా ఎంతో గర్వంగా అనిపిస్తోంది. 'పెద్ది' పాత్రలో పూర్తిగా లీనం కావడానికి తను అహర్నిశలు చేసిన కృషి, పట్టుదల, నిజాయతీ ప్రతి సన్నివేశంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ కష్టానికి దక్కిన ప్రతిఫలమే ఈ విజయం అని రామ్ చరణ్‌ను చిరంజీవి ప్రశంసించారు. ఇలాంటి అద్భుతమైన కథను రాసి, అంతే అద్భుతంగా తెరపై ఆవిష్కరించిన దర్శకుడు బుచ్చిబాబుకు ప్రత్యేక అభినందనలు. అలాగే తన తొలి చిత్రాన్నే ఇంత భారీ స్థాయిలో, ఎలాంటి రాజీ లేకుండా నిర్మించిన నిర్మాత వెంకట సతీశ్ కిలారుకు హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటించిన నా మిత్రుడు, 'కరునాడ చక్రవర్తి' శివరాజ్ కుమార్‌కు, అప్పలసూరి పాత్రలో అద్భుతంగా జీవించిన నా సోదర సమానుడు జగపతిబాబుకు అభినందనలు. అద్భుతమైన పాటలు, హృదయాన్ని కదిలించేలా నేపథ్య సంగీతాన్ని అందించిన ఏఆర్ రెహమాన్‌కు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమా విజయంలో భాగమైన జాన్వీ కపూర్ , దివ్యేందుతో పాటు సాంకేతిక నిపుణులందరికీ కంగ్రాట్స్..' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్గొండ-సూర్యాపేట-యాదాద్రి

## వైద్య ఖర్చుల నిమిత్తం రూ.7.50 లక్షల ఎల్ఓసీ చెక్ అందజేత



అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ 10వ వార్డుకు చెందిన ఎండీ. కుర్షిద్ భాను వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 7,50,000 (ఏడు లక్షల యాభై వేల రూపాయలు) ఎల్ఓసీ చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, స్థానిక 10వ వార్డ్ మెంబర్ సోమ శివ కుమార్, కట్టా వినోద్, కాంగ్రెస్ నాయకులు ఎండి మోయిన్, ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన వార్డుతోనే ఆరోగ్యం - కౌన్సిలర్ దేప రమ్య రాజు



అక్షరకలం చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ 10వ వార్డులో "పరిశుభ్రమైన వార్డు – ఆరోగ్యవంతమైన ప్రజలు" అనే నినాదంతో ప్రజా అవగాహన, స్వచ్ఛత సమావేశం నిర్వహించారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు పిలుపునిచ్చారు. వార్డులో ప్రతిరోజూ దోమల నివారణ మందు పిచికారీ, రోజు విడిచి రోజు డ్రైనేజీల శుభ్రత పనులు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన వార్డు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్, పోలీసు సిబ్బంది, మున్సిపల్ అధికారులు, వార్డు అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రంగపురాంలో '100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్' ప్రారంభం

అక్షరకలం బిబినగర్

బిబినగర్ మండలం, కొండమడుగు పీహెచ్‌సీ పరిధిలోని రంగపురాం గ్రామంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా '100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. బిబినగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.?క్షయ (టీబీ) వ్యాధి రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.ఆర్. శ్రావణ్



కుమార్, పీహెచ్ఎన్ ఝాన్సీ, ఎస్టీఎల్ఎస్ సిబ్బంది శాంతి, నటేష్, ఎంపీహెచ్ఏ (ఎఫ్) విజయశ్రీ, కృష్ణవేణి, ల్యాబ్ టెక్నీషియన్ నర్సయ్య, ఎంపీహెచ్ఏ (ఎమ్) వెంకటరమణ, మరియు ఆశా వర్కర్ సునీత పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీని అరికట్టాలి- డీఈఓకు డీవైఎఫ్ఐ వినతి

అక్షరకలం నల్గొండ



కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపశమనం కల్పించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. శుసిందర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. ప్రైవేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్కూళ్లలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, షూస్ వంటివి అధిక ధరలకు విక్రయిస్తూ విద్యను వ్యాపారంగా మార్చేశారని మండిపడ్డారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి.?ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి.?పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.?ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, జిల్లా నాయకులు ఎండీ బేగ్, అమనగంటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో 'బాల పంచాయతీ

### పిల్లల్లో లీడర్‌షిప్ పెంచడమే లక్ష్యం

### జీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్

అక్షరకలం నల్గొండ






నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారంలో 'బాల పంచాయతీ' కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. జిల్లా పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాల మేరకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే దీని ముఖ్య లక్ష్యం.

ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీరు, భద్రత, విద్యా ప్రమాణాలపై విద్యార్థులు ధైర్యంగా తమ అభిప్రాయాలను, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభం కావాలని అభిలాషా బిష్త్, గ్రామస్థాయి నుంచే నాయకత్వ అవకాశాలు కల్పించాలని కలెక్టర్ చంద్రశేఖర్, బాలల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుంటుందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. యంగిస్థాన్, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పిల్లలకు బాలల హక్కులు, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాం రెడ్డి, స్థానిక సర్పంచ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంటి చూపుకు రక్షణ కవచం ..కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

### మునుగోడు నియోజకవర్గం లో నిరంతరాయంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు

### మర్రిగూడెం మండల ప్రజలకు 14వ, ఉచిత కంటి వైద్య శిబిరం

అక్షరకలం చౌటుప్పల్

తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఇప్పటివరకు 13 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 9766,మందికి కంటి పరీక్షలు నిర్వహించి 2198,మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి 4227,మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.మునుగోడు మండల ప్రజలకు మునుగోడులో నిర్వహించిన మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి,చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి,నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల



కేంద్రంలో నిర్వహించిన 4వ,విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి,మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ,విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి,చూండురు మండల ప్రజలకు చండూరు మండలం బంగారి గడ్డలో నిర్వహించిన 6వ,విడత వైద్యశిబిరంలో 198 మందికి,ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి,నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ,విడత వైద్య శిబిరంలో 132 మందికి,చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ,విడత వైద్య శిబిరంలో 82 మందికి,చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ,విడత వైద్య శిబిరంలో 160 మందికి,మునుగోడు లో మునుగోడు,ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి,మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చూండరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ,విడత వైద్య శిబిరంలో 223 మందికి,మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ,వైద్య శిబిరంలో 228 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి,ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు.దాంట్లో భాగంగానే మర్రిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 14వ,విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు..తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో,ఫీనిక్స్ ఫౌండేషన్,శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్

### మిర్యాలగూడ బస్టాండ్‌లో రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్

### మసీదు స్థలం సర్వే కోసం లంచం

### రూ.10 వేలు తీసుకుంటూ దొరికిపోయిన ఇన్‌స్పెక్టర్ మహమూద్

### నల్లగొండ కలెక్టరేట్‌లో ను ఏసీబీ తనిఖీ లు

### వివరాలు వెల్లడించిన ఎసిబి డిఎస్పి జగదీష్ చందర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



లంచం ఆశించిన ఒక ప్రభుత్వ అధికారి ఏసీబీ అధికారుల వ్యూహాత్మక దాడిలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. మసీదు స్థలానికి సంబంధించిన సర్వే రిపోర్ట్ ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్, శనివారం రూ.10,000 తీసుకుంటూ మిర్యాలగూడ బస్టాండ్‌లో ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నల్లగొండ రేంజ్ ఏసీబీ డి.ఎస్.పి జగదీష్ చందర్ మీడియా సమావేశంలో వెల్లడించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దవూరలో ఉన్న ఒక మసీదుకు సంబంధించి 900 గజాల స్థలం ఉంది. ఈ స్థలంపై గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. దీంతో సదరు మసీదు నిర్వాహకుడు, ఈ స్థలాన్ని వక్ఫ్ బోర్డు ఆధీనంలోకి తీసుకుని కాపాడాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు గతంలో లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన ఉన్నతాధికారులు.. వివాదాస్పద స్థలాన్ని సర్వే చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగానే గత నెలలో వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్, ఒక సర్వేయర్‌తో కలిసి వచ్చి అక్కడ సర్వే నిర్వహించారు. సర్వే



పూర్తి చేసినప్పటికీ, ఇన్‌స్పెక్టర్ మహమూద్ రిపోర్టును ఉన్నతాధికారులకు పంపకుండా కాలయాపన చేశాడు. తనకు లంచం ఇస్తేనే సర్వే రిపోర్టు ఇస్తానని, లేదంటే లేదంటూ మసీదు నిర్వాహకుడిని ఇబ్బందులకు గురిచేశాడు. చివరకు రూ.10,000 ఇచ్చుకోవాలని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇన్‌స్పెక్టర్ వేధింపులు భరించలేక బాధితుడు నల్లగొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు శనివారం పక్కా స్కెచ్ వేశారు. మిర్యాలగూడ బస్టాండ్‌లో బాధితుడి నుంచి ఇన్‌స్పెక్టర్ మహమూద్ రూ.10,000 లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

**కలెక్టరేట్ లో ముమ్మర తనిఖీలు...**

ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సమాచారం మేరకు నల్లగొండ కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని జిల్లా వక్ఫ్ బోర్డు కార్యాలయంలో ఏసీబీ అధికారులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. కార్యాలయంలోని కీలక రికార్డులను, విలువైన పత్రాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు.

లంచం అడిగితే వదిలిపెట్టొద్దు...

**ఏసీబీ డీఎస్పీ పిలుపు...**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది లేదా అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెనకడుగు వేయకుండా, ధైర్యంగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాలని డీఎస్పీ జగదీష్ చందర్ ప్రజలకు పిలుపునిచ్చారు. లంచగొండుల సమాచారాన్ని ఫోన్ ద్వారా లేదా ట్విట్టర్, వేదికల ద్వారా కూడా తమకు అందించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# మహిళా సమాఖ్య బస్సుల ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు.. సీఎస్ రామకృష్ణారావు



**అక్షరకలం నల్గొండ**

ఈ నెల 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న మండల మహిళా సమాఖ్యల ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ధాన్యం కొనుగోళ్లు, బస్సుల ప్రారంభోత్సవం, పాఠశాల యూనిఫార్ముల పంపిణీపై సమీక్షించారు. రాష్ట్రంలో 95శాతం వరి కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన 5శాతం త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**నీట్ పరీక్షల పర్యవేక్షణపై కలెక్టర్ సమీక్ష**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. నీట్ యూజీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, లైటింగ్, ఫ్యాన్లు, మరుగుదొడ్ల వసతి కల్పించాలి. ప్రతి కేంద్రానికి ఒక తహసీల్దార్‌ను ఇన్‌ఛార్జిగా నియమించారు. సిసి కెమెరాలతో కూడిన కంట్రోల్ రూమ్ ద్వారా కలెక్టరేట్ నుండి పర్యవేక్షణ ఉంటుంది. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు. బయోమెట్రిక్ నమోదు తప్పనిసరి, జామర్లు, జనరేటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, వై. అశోక్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## మందుల కొరతపై సీరియస్



**అక్షరకలం నల్గొండ**

నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపరింటెండెంట్ కార్యాలయంలో హాజరు రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం వెల్‌నెస్ సెంటర్, ఎంసీహెచ్ (మాతా శిశు ఆరోగ్య) వార్డు, ఫార్మసీ విభాగాలను ఆయన సందర్శించారు.?రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. కొన్ని మందులు అందుబాటులో లేవని రోగులు తెలపడంతో, వెంటనే స్పందించి అవసరమైన మందులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభం కానున్న 'డి–అడిక్షన్ సెంటర్'ను పరిశీలించి, వ్యసనపరులకు ప్రత్యేక కౌన్సిలింగ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. మునుగోడు ప్రాంతం నుండి వచ్చిన గర్భిణీలకు అందుతున్న సేవలను ఆశా కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ?"ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందాలి. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.?ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఆసుపత్రి ప్రధాన బాధ్యతని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు, డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామసభ

**అక్షరకలం బిబి నగర్**



గూడూరు గ్రామంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ అధ్యక్షతన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు మండల స్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీఓ, తహసిల్దార్, ఎంఈఓ, పంచాయతీ రాజ్ అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, వ్యవసాయ అధికారి, విద్యుత్ శాఖ ఎల్ఐ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. త్రాగునీరు, పారిశుద్ధ్యం, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణ, వాన నీటి సంరక్షణ, పంటల మార్పిడి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, ఉపాధి హామీ పనులు, దొంగతనాల నివారణ మరియు డ్రగ్స్ నియంత్రణ వంటి కీలక విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు భాషబోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, తోరూపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములుతో పాటు గ్రామ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెళ్లికి వెళ్తుండగా విషాదం.

## బొలెరో, కారు ఢీకొని ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

**అక్షరకలం చిట్యాల**



నల్గొండ జిల్లా చిట్యాల గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలవగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బంధువుల వివాహ వేడుకకు వెళ్తుండగా జరిగిన ఈ ప్రమాదం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. చిట్యాల పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం?చిట్యాల మండలానికి చెందిన గౌస్మియా కుమారుడు (బాసిత్) తన కుటుంబ సభ్యులతో కలిసి రామన్నపేటలోని జేపీ గార్డెన్స్‌లో జరగబోయే బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు తన స్కోడా కారు (టీఎస్ 08 హెచ్ డి 3607ఎ)లో బయలుదేరారు. శుక్రవారం రాత్రి సుమారు 1:30 గంటల సమయంలో చిట్యాల గ్రామ శివారులోని ఓ ప్రమాదకర మూలమలుపు వద్దకు రాగానే, తమ ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసేందుకు ప్రయత్నించారు. ?ఈ క్రమంలోనే భువనగిరి వైపు నుండి చిట్యాల వైపు వస్తున్న బొలెరో వాహనం స్కోడా కారును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి స్కోడా కారు రోడ్డుపైనే పలు పల్టీలు కొట్టి తీవ్రంగా ధ్వంసమైంది. ?ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న బాసిత్ బావ షేక్ జావేద్ భాషా తల, కాళు, చేతులకు తీవ్రమైన రక్తగాయాలయ్యాయి. క్షతగాత్రుడి పరిస్థితి విషమంగా ఉండటంతో తక్షణ చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే జావేద్ భాషా ప్రాణాలు విడిచారు. కారులో ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు షేక్ రియాజ్, షేక్ షాకీర్‌లకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వారికి కామినేని ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గురైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మరణించిన వ్యక్తి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య షేక్ నభిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ మామిడి రవికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

# ఇక "నాలుగు" ముక్కలవ్వాల్సిందే

## వార్డు సభల వేదికగా స్వచ్ఛ విప్లవం

## మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర

## నాలుగు తేదీలు.. రోజుకు 12 వార్డుల్లో సభలు

## తడి, పొడితో పాటు శానిటరీ, ప్రత్యేక సంరక్షణ చెత్తగా విభజన

## కలుషిత నీరు, సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టడమే లక్ష్యం

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'తో నల్లగొండ నూతన శకం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ నగరాని స్వచ్ఛతకు నిలువుటద్దంగా మార్చేందుకు మున్సిపల్ యంత్రాంగం సరికొత్త ప్రణాళికతో రంగంలోకి దిగింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'ను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు వార్డు సభలను వేదికగా చేసుకుంది. నగరం లోని సమస్యల పరిష్కారంతో పాటు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఈ నెల 4, 6, 8, 10వ తేదీల్లో ముమ్మరంగా వార్డులలో సభలను నిర్వహిస్తున్నట్లు నల్లగొండ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ప్రకటించారు. ప్రతి తేదీన పక్కా ప్రణాళికతో 12 వార్డుల చొప్పున ఈ సమావేశాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సభల ప్రధాన అజెండా, మున్సిపాలిటీ కొత్త నిబంధనలపై ప్రత్యేక కథనం...



**-రెండు కాదు.. ఇకపై నాలుగు రకాలు..**

గతంలో చెత్త అనగానే కేవలం తడి చెత్త, పొడి చెత్త అనే రెండు విభజనలే మనకు తెలుసు. కానీ, మారుతున్న జీవన శైలి, పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ యంత్రాంగం చెత్త సేకరణలో కీలక మార్పులు తెచ్చింది. ఇకపై నగరం లోని చెత్తను నాలుగు భాగాలుగా విభజించి సేకరించనున్నారు. ఆ వివరాలను కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. 1. తడి చెత్త (కూరగాయల వ్యర్థాలు, మిగిలిన ఆహారం, పండ్ల తొక్కలు): దీని ద్వారా సేంద్రియ ఎరువుల తయారీ సులువవుతుంది.
?2. పొడి చెత్త (ప్లాస్టిక్, కాగితాలు, గ్లాసు ముక్కలు, ఇనుప వస్తువులు): వీటిని పునరుత్పత్తి కి పంపుతారు. 3. శానిటరీ చెత్త (వాడేసిన శానిటరీ ప్యాడ్లు, బేబీ డయాపర్లు, పీలికలు) ఇవి పర్యావరణానికి, పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి తీవ్ర హానికరం. కాబట్టి వీటిని విడిగా ఇవ్వాలి. 4. ప్రత్యేక సంరక్షణ చెత్త (ఈ–వేస్ట్, పాడైపోయిన ఫోన్లు, బల్బులు, బ్యాటరీలు, మందుల సీసాలు) వీటిని అత్యంత జాగ్రత్తగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాల్సి ఉంటుంది. ఇంట్లోనే ఈ నాలుగు రకాల చెత్తను వేరు వేరు డబ్బాల్లో సేకరించి, మున్సిపల్ వాహనాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ స్పష్టం చేశారు.

**లక్ష్యం ఒక్కటే...**

ఈ వార్డ్ సభల వెనుక కేవలం చెత్త సేకరణ మాత్రమే కాదు, అంతకు మించిన బృహత్తర లక్ష్యం దాగి ఉందని కమిషనర్ తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నగరం లో ఎక్కడా డ్రైనేజీలు జామ్ కాకుండా చూడటం, తాగునీరు కలుషితం కాకుండా నివారించడం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న అంశాలన్నారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడం వల్లే నీరు నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయని, తద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వార్డ్ సభల ద్వారా డ్రైన్లు తీయించడం, పరిసరాల పరిశుభ్రతను కాపాడటం, వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే ఈ ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు.

**ప్రజలు భాగస్వామ్యం కావాలి...**

"ప్రభుత్వం తలపెట్టిన ఈ మహత్కార్యం కేవలం అధికారుల వల్లే సాధ్యం కాదు. ప్రతి వార్డ్ లో జరిగే సభకు ప్రజలు స్వచ్ఛందంగా హాజరుకావాలి. మీ ఇంట్లోనే చెత్తను నాలుగు భాగాలుగా వేరు చేసి ఇవ్వడమే ఈ డివిజన్ సభల ప్రధాన ఉద్దేశం. ఇప్పటికే 24 వార్డులలో సభలు పూర్తయ్యాయి. ఇంకా 24 వార్డులలో సభలు నిర్వహిస్తాం. అయితే ప్రజలందరూ సహకరిస్తేనే నల్లగొండను రోగరహిత, సుందర నగరంగా తీర్చిదిద్దగలమని కమిషనర్ వెల్లడించారు.

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ఎదురెదురుగా ఢీకొన్న ట్రక్కులు

## 8మంది ప్రయాణికుల దుర్మరణం

**చండీగఢ్,**

పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్–ఫాజిల్కా రహదారిపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు ట్రక్కులు ఎదురెదురుగా ఢీకొని 8మంది ప్రాణాలు కోల్పోగా.. 15మంది తీవ్రంగా గాయపడ్డారు. బాధితులంతా ఇటీవల మృతిచెందిన తమ బంధువు అస్థికలను నీటిలో కలిపేందుకు వెళ్తుండగా ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి గురైన వారిని జలాలాబాద్ వాసులుగా పోలీసులు గుర్తించారు. బాధితులు తమ బంధువు అస్థికలను తీసుకుని బియాస్‌లోని రాధా సోమి దేరాకు శనివారం ఉదయం ప్రయాణం మొదలుపెట్టారు. సుమారు 25 మంది మహీంద్రా పికప్ వాహనంలో బయలుదేరారు. అయితే, వాహనం జంగవాలా గ్రామ సమీపానికి రాగానే ఎదురుగా వచ్చిన మరో ట్రక్కును ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా.. మరో నలుగురు ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, వైద్య సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ఫిరోజ్‌పూర్‌లోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, బంధువుల మృతితో ప్రమాద స్థలం, ఆస్పత్రి ప్రాంగణంలో బాధితుల రోదనలు మిన్నంటాయి. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరా తీస్తున్నారు.

# భువనగిరి మార్కెట్‌లో జంక్షన్ బాక్సుల ధ్వంసం

## విలువైన వైర్లు కత్తిరించి ఎత్తుకెళ్లిన దొంగలు

**భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో భారీ చోరీ ఘటన వెలుగు చూసింది. గుర్తు తెలియని దుండగులు రాత్రి వేళ మార్కెట్ ప్రాంగణంలోకి ప్రవేశించి విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన జంక్షన్ బాక్స్‌లను ధ్వంసం చేసి సుమారు రూ.25 లక్షల విలువ గల విద్యుత్ వైర్లను శుక్రవారం రాత్రి ఎత్తుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. సమాచారం ప్రకారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ సరఫరా వ్యవస్థలో భాగంగా ఉన్న జంక్షన్ బాక్స్‌లను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు.

# పూర్తి వేతనాలు చెల్లించాలంటూ.. ఉపాధి హామీ కూలీల ధర్నా

## ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత

మండలంలోని మాచారం ఆవాస గ్రామం గుడిబండ తండాకు చెందిన ఉపాధి హామీ కూలీలు తమకు రావాల్సిన పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ గత నెల18 నుండి 24 వరకు,25నుండి 31వరకు రెండు వారాలపాటు నిర్వహించిన ఉపాధి హామీ పనుల్లో కేవలం రెండు రోజులకే హాజరు నమోదు చేసినట్లు చూపించారని ఆరోపించారు... మిగిలిన రోజుల హాజరు నమోదు చేయకపోవడంతో పాటు వేతనాలు కూడా జమ కాలేదని తెలిపారు ఈ విషయమై సంబంధిత అధికారులను ప్రశ్నించగా, అందరికీ ఒకేసారి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడం వల్ల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు అయితే ప్రస్తుతం తమ ఖాతాల్లో రోజుకు రూ.12 నుండి రూ.13 మాత్రమే జమ అవుతున్నాయని,పథకం నిబంధనల ప్రకారం రోజుకు రూ.305 వేతనం చెల్లించాల్సి ఉండగా పూర్తి మొత్తం అందడం లేదని వాపోయారు. తమకు రావాల్సిన బకాయి వేతనాలను లెక్కించి పూర్తి మొత్తాన్ని వెంటనే చెల్లించాలని కూలీలు డిమాండ్ చేశారు అలాగే పనిస్థలాల్లో తాగునీరు,టెంట్ వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జానయ్య కు వినతి పత్రం అందజేయగా ఎంపీడీవో ఇటువంటి సమస్యలు మరలా పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు...



# "కేటీఆర్ వి డైవర్షన్ పాలిటిక్స్..కేటీఆర్ కు దమ్ముంటే విచారణ చేయించమను" రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..




**జగిత్యాల జూన్ 6 (అక్షర కలం)**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వి డైవర్షన్ పాలిటిక్స్ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో రూ. 1600 కోట్ల అవినీతి జరిగిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై శనివారం వెలగటూర్ లో మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాసే బదులు ప్రత్యక్షంగా పరోక్షంగా బీఆర్ఎస్ కు సహకరిస్తున్న బిజెపి ప్రభుత్వంతో విచారణ చేయించమని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకి ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని మంత్రి అన్నారు. పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామోజుకు పరిమితం కావడం, ఇంట్లో కుటుంబ గొడవల నేపథ్యంలో ఏం చేయాలో తెలియని కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి తెలిపారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు రూ.25 వేల విరాళం

**బీఎస్ఆర్ సేవలను కొనియాడిన వెన్నచేడ్ యువత**





**గండీడ్, జూన్ 6 (అక్షర కలం):**

మండలంలోని వెన్నచేడ్ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆర్‌బీఓఎల్ సంస్థ అధినేత బియ్యని శ్రీనివాస్ రెడ్డి (బీఎస్ఆర్) రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. విగ్రహ ఏర్పాటుకు ఆయన అందించిన విరాళంపై గ్రామ యువత, కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెన్నచేడ్ గ్రామ యువకులు బియ్యని శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, యువత సంక్షేమం కోసం ఆయన నిరంతరం సహకారం అందిస్తూ ముందుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల నిర్వహణలో బీఎస్ఆర్ ఎప్పుడూ ముందుంటారని, సమాజాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కమిటీ సభ్యులు కొనియాడారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సేవలో మరింత ముందుకు సాగి మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పసుపుల గ్రామంలో నూతన మోటర్ బిగించి ప్రారంభించారు.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,06)**

పసుపుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ నర్మద రవికుమార్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవునితో ప్రార్థిస్తున్నాం అని తెలిపారు. అదేవిధంగా, అనంతరం హరిజనవాడలో సింగల్ ఫేస్ బోర్ మోటర్ ఎమ్మెల్యే నిధుల నుంచి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ,వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉపసర్పంచ్ లు, గ్రామ



పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సూర్య మోహన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న సూర్య మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్మదా రవి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ కార్యక్రమంలో నుంచి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సీఎం పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు: శ్రీనివాస్ గౌడ్

## పాలమూరు ప్రాజెక్టుపై స్పష్టత ఇవ్వలేదని విమర్శ

## బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే భారీ పనులు పూర్తయ్యాయని వ్యాఖ్య

**మహబూబ్‌నగర్, జూన్ 6. అక్షర కలం**

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజుల మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనతో ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస రెడ్డిలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రి పర్యటనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కొత్త అభివృద్ధి కార్యక్రమాలు, నిధుల కేటాయింపులు లేదా ప్రత్యేక హామీలు ఏవీ ప్రకటించలేదన్నారు. ముఖ్యంగా పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసే గడువు గురించి స్పష్టమైన ప్రకటన చేయకపోవడం నిరాశ కలిగించిందని పేర్కొన్నారు. జూరాల పరిధిలో చెక్‌డ్యామ్ నిర్మాణానికి సంబంధించి ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే నిర్వహించినప్పటికీ తెలంగాణకు దాని వల్ల కలిగే ప్రయోజనాలపై ఎలాంటి వివరణ ఇవ్వలేదని విమర్శించారు. కర్ణాటక ప్రాంతంలోని పనులను పరిశీలించడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యక్ష లాభం ఏమిటో ప్రభుత్వం వెల్లడించలేకపోయిందన్నారు. బాణాకచర్ల అంశంపైనా



సీఎం స్పందించకపోవడం గమనార్హమన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కాలువలు, టన్నెల్లు, మోటార్లు, పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లు వంటి కీలక పనులన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ ప్రాజెక్టులో సుమారు రూ.33,500 కోట్ల విలువైన పనులు పూర్తి చేశామని, పెండింగ్ బిల్లులు చెల్లించడం మాత్రమే చేసి తమదే కృషి అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం సరికాదన్నారు. ప్రాజెక్టు పనుల ఆలస్యానికి కాంగ్రెస్ పార్టీ గతంలో వేసిన న్యాయపరమైన అడ్డంకులే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కాలువల తవ్వకాల వంటి కీలక పనులు ప్రారంభించలేదన్నారు. ముఖ్యమంత్రి గతంలో మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, రైతులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయానికి అవసరమైన విద్యుత్, యూరియా సరఫరా, వృద్ధులకు పెంచిన పెన్షన్ల వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తిగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన తీర్పు ఇస్తారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించి వాటిని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వరి పంట పండించడమే పాపమా...?

## - చిన్న ఘనాపూర్ రైతుల ఆవేదన...

**మెదక్ /కొల్చారం, జూన్ 06( అక్షర కలం):-**



మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ప్రాథమిక సొసైటీ ముందు మెదక్ – సంగారెడ్డి ప్రధాన రహదారిపై చిన్న ఘనాపూర్ గ్రామ రైతులు లారీల కోసం శనివారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఒకవైపు వర్షాలు, మరోవైపు లారీల కొరత, ఇదేం గోస అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మేము వరి పంట పండించడమే పాపమా దేవుడా అంటూ వారి బాధను వెల్లబోసుకున్నారు. వరి కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు వరి ధాన్యం లారీలు రాక తూకం వేయడం లేదని, తూకం వేసిన 600 బస్తాలు ఉన్నాయని రైతులు తెలిపారు. లారీలు రాక ఒక తిప్పలు, సాయంత్రం అయితే చాలు వర్షం ఎప్పుడు వస్తుందో అని రైతుకు గుండెలు పగిలేలా భయపడుతున్నామని రైతులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చిన్న ఘనాపూర్ కొనుగోలు సెంటర్కు లారీల సమస్య తీర్చాలని చిన్న ఘనపూర్ రైతులు తెలిపారు. ధర్నా చేసిన ఘటన తెలుసుకున్న కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొహీనుద్దీన్ చిన్న ఘనపూర్ ఘటన స్థలానికి చేరుకొని రైతులను శాంతింపజేసే ప్రయత్నం చేయగా రైతులు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా రైతులు రోడ్డుపైనే కూర్చున్నారు. వెంటనే ఎస్ఐ కొల్చారం తాసిల్దార్ తో మాట్లాడానని వెంటనే మీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, అలాగే అన్లోడింగ్ అయ్యేలా, లారీలు వచ్చేలా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బొబ్బిలి సందీప్ కుమార్, డైరెక్టర్ సోమ నర్సింలు, మాజీ వార్డ్ మెంబర్ కమ్మరి మల్లేశం, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ, పక్షుల సంరక్షణపై అవగాహన...

## - మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్...

**మెదక్ /కొల్చారం జూన్0 6(అక్షర కలం):-**

పెంపొందించే లక్ష్యంతో బర్డ్ వాక్ కార్యక్రమం నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. శనివారం పోచారంలోని డిబిసిలో నిర్వహించబడే బర్డ్ వాక్‌లో డీఎఫ్ఓ జోజి ఆధ్వర్యంలో అటవీశాఖ సిబ్బందితో చేపట్టిన ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, తో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఎఫ్ఓ జో.జి పోచారంలోని డిబిసిలో నాలుగు కిలోమీటర్ల బర్డ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా




అటవీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బర్డ్ వాక్ నిర్వహించడం జరిగిందన్నారు పోచారం ల్యాండ్‌స్కేప్ యొక్క గొప్ప పక్షి వైవిధ్యం మరియు సహజ వారసత్వం పట్ల ప్రశంసను ప్రోత్సహించడానికి, బర్డ్ వాక్ నిర్వహించామన్నారు. పోచారం జలాశయం , అభయారణ్యం చుట్టూ ఉన్న పోచారం ప్రాంతం, వలస నీటి పక్షులు, కొంగలు, ఐబిస్‌లు, బాతులు అనేక అటవీ ప్రాంతాలతో సహా విభిన్న పక్షి జీవనానికి ప్రసిద్ధి చెందిందన్నారు. ఇది ఒక ముఖ్యమైన పక్షి వీక్షణ గమ్యస్థానంగా నిలుస్తుందనీ ప్రకృతి ప్రేమికులు, విద్యార్థులు, అధికారులు పాల్గొని వివిధ రకాల పక్షులను విక్షించాలని , పక్షుల జీవన విధానం, వలస పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి కాపాడడం, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అవసరం అన్నారు,

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సురభి మెడికల్ కాలేజీలో 'షి టీమ్' అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్, ఐపీఎస్

## సైబర్ నేరాలు, డ్రగ్స్ మహమ్మారిపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: సీపీ రష్మి పెరుమాళ్

**అక్షర కలం సిద్దిపేట జూన్ 06:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా 'షి టీమ్' ఆధ్వర్యంలో సురభి మెడికల్ కాలేజీలో విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మి పెరుమాళ్, శ్రూా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.బి. దుర్గ, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. లక్ష్మీబాబు ,కళాశాల ఏఓ అమృత్ పాల్ సింగ్, మరియు ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్యులు, పోలీసులు 24 గంటలూ ప్రజల కోసమే శ్రమిస్తారని, నిరంతరం బాధల్లో ఉన్న ప్రజలను చూస్తూ, ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాల్సిన బాధ్యత ఈ రెండు రంగాలపై ఉందన్నారు. ప్రస్తుతం 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని సాధ్యమైనంత తక్కువగా పంచుకోవాలని, ఆన్‌లైన్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడాలని కోరారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే, డబ్బులు లేదా డేటా దుర్వినియోగం కాకుండా ఉండటానికి ముందే సిమ్ కార్డ్‌ను మరియు బ్యాంకు ఖాతాలను బ్లాక్ చేయాలని సూచించారు.విద్యార్థి జీవితంలో ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన వాతావరణంలో చదువుకోవాలని పిలుపునిచ్చారు. జీవితంలో డ్రగ్స్‌కు ఎట్టిపరిస్థితుల్లోనూ 'నో' చెప్పాలని స్పష్టం చేశారు.సిద్దిపేటలో డ్రగ్స్ బారిన పడిన వారి కోసం డీ–అడిక్షన్ సెంటర్ అందుబాటులో ఉందని, ఎవరైనా వ్యసనపరులు ఉంటే అక్కడ చేర్పించేలా సమాచారంఇవ్వాలన్నారు.అనంతరం సీపీ రష్మి పెరుమాళ్ ఎంబీబీఎస్, నర్సింగ్ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఎలా ఫిర్యాదు చేయాలి, క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలనే విషయాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రాథమిక ఆత్మరక్షణ పద్ధతులను వివరించారు. అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు: డయల్ 100, సిద్దిపేట షీ టీమ్ నంబర్: 8712667434, చైల్డ్ హెల్ప్‌లైన్: 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930, డ్రగ్స్ సమాచారం కోసం: 1908.ఏ విధమైన సమస్య ఎదురైనా తక్షణమే పోలీసులను సంప్రదించాలని, బాధితులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీపీ రష్మి పెరుమాళ్ భరోసా ఇచ్చారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955